

# దీ ఎటర్నల్ ట్రయాంగిల్

"డబ్బున్నవాళ్ళకు కొండొకచో సిన్సియర్‌గానే ఓ ఘనమైన ఆశయమూ ఉంటుంది. ఆ ఆశయం నెరవేర్చుకొనేందుకు సిన్సియర్‌గానే ప్రయత్నమూ చేస్తారు. నాశనంలేని ఆడా మగా, ఎటర్నల్ ట్రయాంగిల్ యీ సిన్సియర్ ప్రయత్నాలను జరగనిస్తుందా మరి?"

'బీనాదేవి'

పద్మకి మహా చికాగ్గావుంది నచ్చని చీరలమీద. సేల్స్‌మన్‌కూడా చాలా చికాగ్గా ఉంది ఎప్పటికీ బేరం తేల్చని ఆవిడ మీద.

ప్రొప్రైటరుకి సూపర్ చికాగ్గా ఉంది చేతకాని సేల్స్‌మాన్ మీదా, డబ్బున్న ఆడవాళ్ళమీదా.

షాపు గుమ్మంలో నిల్చున్న ముష్టి పిల్లకి చికాకు కాదు గాని బాధగావుంది అరగంటై అరుస్తున్నా అణా కూడా యివ్వని తను చుట్టూవున్న మనుషుల మీద.

అది ఖాన్ అండ్ ఖాన్ బట్టల షాపు
ఆ ఊరంతటికీ ఖరీదైన షాపు.
అంటే అక్కడ ఖరీదైన బట్టలుండవు.
అక్కడి బట్టలకి ఖరీదెక్కువ,
పద్మకూడా చాలా ఖరీదైన మనిషి.

ఆవిడ కట్టుకున్న చీర ఖరీదుతో అరడజను సంసారాలు ఆర్నెల్లు హాయిగా బతకొచ్చు. ఆవిడ ఒంటి మీదున్న నగల ఖరీదుతో నలుగురు ఆడపిల్లలకి సునాయాసంగా పెళ్ళి చెయ్యొచ్చు.

ఆవిడ మొగుడి ఖరీదు ఒక్కోటి ముప్పైలక్షలు ఖరీదుచేసే మూడు ఫ్యాక్టరీలు.

ఆవిడకి పాతికేళ్లు, పాతికేళ్ళ ఆడదాని కుండాల్సిన అందం ఉన్నాయి. అందంగా వున్నానన్న అహంకూడావుంది.

ఆవేళ పద్మకేం తోచలేదు. నిజం చెప్పాలంటే ఆవేళకాదు ఏవేళా ఆవిడకేం తోచదు. సాధారణంగా ఏం తోచని ఆడవాళ్ళు నిద్రపోతారు. అయితే డబ్బుండి ఏం తోచని ఆడవాళ్లు షాపింగుకి వెళ్తారు (డబ్బులేని ఆడవాళ్లకి,మగవాళ్ళకూడా- తోచకపోవడం వుండదుట.) అంచేత కనీసం పట్టుచీరైనా కొనుక్కుందామని షాపుకొచ్చింది ఆవిడ. కాని. ఛీ! ఛీ! అక్కడున్న చీరలన్నీ తనదగ్గరున్నవే, ఈ దిక్కుమాలినదేశంలో డబ్బుండి

కొనుక్కుందామన్న కోరికుంది. కొం వంటే సరైన చీర కూడా దొరక్క పోతే యింకెందుకు? వాట్ ఎడిస్గ్రేస్ ఇదిగో. ఇలాటప్పుడే ఆ దకి అకస్మాత్తుగా అమెరికా పా పోవాలనిపిస్తుంది. ఏంలాభం? ఆ కోరి తీరదు. ఆవిడ ఖరీదైన మొగుడికిగ అతి ఖరీదైన ఫ్యాక్టరీలన్నీ ఆవిడ దరిద్ర కొద్దీ యీ దేశంలోనే వుండిపోయేవి అతను అందరు మగవాళ్ళలాంటివాడుకా అతనికి పద్మంటే చాలా ఇష్టం. కా డబ్బంటే యింకా ఎక్కువిష్టం. ఎవరై నరే ఎక్కువిష్టమైన పన్లే చేస్తారు కా అతను అమెరికా ప్రయాణం ఒప్పుకోవడ లేదు. మనదేశంలో ఆవిడకి చెయ్యాల్సి పన్లేవీ కనిపించడంలేదు-చీరలు, నగల కొనడం, సోఫాలు, రేడియోల్నా ప్రతినెల మార్చేయడం మినహా.

మనుషుల ఆలోచనలు వాళ్ళ ఖరీదు బట్టి వుంటాయి(ట). అడుక్కునే వాడికి అమెరికా వెళ్లాలన్న ఆలోచన రాదు. అలాగే గొప్పవాడికి గుడిసెల్లో వుండా లన్న ఆలోచన రాదు. సరదాకైనా సరే — కలలోనైనా సరే. ఖరీదైన పద్మకి ఎప్పుడూ అతి ఖరీదైన ఆలోచనలే వస్తాయి. తన పేర ఒక పెద్ద పిల్లల ఆస్పత్రి కట్టిస్తే? అసాధ్యంకాదు. కాని ఆవిడ మొగుడికిపిల్లలన్నా, ఆస్పత్రి అన్నా విపరీతమైన ఎలర్జీ. పోనీ, స్కూలు గానీ, కాలేజీగానీ కట్టించొచ్చు. అదీ అసంభవం కాదు. కాని ఇప్పటికే ఎక్కువగావున్న నిరుద్యోగ సమస్యని యింకా ఎక్కువ చెయ్యడం నేషనల్ క్రైమ్.

అవును. సినిమా తియ్యొచ్చు. పెర్స నాలిటీ, పాపులారిటీ కూడా పెరుగుతాయి. కానీ ఏ డైరెక్టరూ తనని హీరోయినుగా ఒప్పుకోలేదు తను అందంగావున్నప్పటికీ. కనీసం నాలుగు రోజులకో నవల రాసి పారేయొచ్చును. ఆమధ్యేఎవరో అన్నారు, ఆడ నవలలకున్న డిమాండు దేనికీలేదని. డిమాండువుంటే వుందికాని అందులో పెద్ద థ్రిల్ ఏంవుంటుంది. చేతులు పీకు తప్ప. ఈ ఆలోచన లన్నిటితోనూ పద్మ మనసేం బాగుండకనే కాలక్షేపం కోసం షాపింగుకొచ్చింది. అదేం దరిద్రమో కాని షాపింగుకూడా విసుగొచ్చేస్తుంది.

పద్మ కెదురుగా గోడలని పెద్దనిలువు టద్దాలున్నాయి. నేలవి పట్టుచీరల గుట్టలు న్నాయి. పద్మ చీరలవేపు చూడటంలేదు. అద్దాలలో కనిపిస్తున్న రోడ్డుమీదపోతున్న కార్లనీ, బస్సులనీ, రిక్షాలనీ వగైరాలని చూస్తోంది. ఆ వగైరాలలో అరగంటై అక్కడే నిల్చుని అడుక్కుంటున్న ముష్టి పిల్ల కూడా కనిపించింది. ఆ పిల్ల తల్లిగాని బతికుంటే ఆ పిల్లకి పది హేనేళ్ళని చెప్పగలదు. ఆ రోజుకి ఆ పిల్ల అన్నంతిని ఆర్రోజుల ఒకపూటైంది.


యూరప్, అమెరికా, జపాన్, సింగపూర్
ఇంకా
ఇతర దేశములకు
ఒంటరిగాగాని, సమిష్టిగాగాని ప్రయాణించుటకు
మీకు కావలసిన
పాస్‌పోర్ట్, వీసా, తదితర సౌకర్యములకు
మమ్ములను సంప్రదించండి

టెలిఫోన్ : 2016 టెలెక్స్ : 234

ట్రావెల్ ఎక్స్‌ప్రెస్
ట్రావెల్ ఏజంట్స్
హోటల్ అప్సర ఆర్కేడ్
6-134, వాల్టేర్ మెయిన్ రోడ్
విశాఖపట్టణం 5 0002

కడుపునిండా మంచిపిల్లలుగాఅరగంట ముద అరుఃమిషాలైంది. పుట్టినదగ్గర్నుం ప్పై త్తుతునే దాన్లాకాకుండా, ఒకప్పుడు బాగా బతికి పరిస్థితుల ప్రభావం వల్ల యీ స్థితికి దిగజారినదాన్లా అతిదీనంగానూ, అతి. రోల శెటిక్ గానూ వుంది. అనుకోకుం ఆ అమ్మాయిని చూసిన పద్మకి జెల్లకొ నట్టు జ్ఞానోదయమైనట్లయింది.

ఇంతమంచి ఆలోచన ఇన్నా తన కెందుకు రాలేదు? ఈ అమెరికా, ఆ స్త్రీ వగైరాలు కాకుండా యిలాంటి పి ని చేరదీసి చదువు చెప్పించి, పెంచి పెద్ద చేస్తే? పెంచితే యీసైజులో న్నే పెంచాలి. మరోచిన్నదాన్ని తెస్తే ని తను పెంచినట్టుతెలీదు. తనుకన్న ల్లే అనుకుంటే కృతజ్ఞత ఎలా వస్తుంది! మా పిల్లని పెంచితే! ఏవి త్రిల్! ఎంత రు, ప్రతిష్ఠ!! అప్పుడు పద్మకి కనిపించిన — ఎక్కడో కాలేజి డే జరుగుతోంది. స్టేజీ మీద ఎవరో ఇద్దరు మంత్రులు, ఒక కెల్లిన్ తార కూర్చుని వున్నారు. తనూ, ప్రభాకర్రావు తమకోసం ప్రత్యేకంగావేసిన సోఫాల్లో కూర్చున్నారు. పెద్దాపురం పట్టు పంచ, చిన్నసిల్కు లాల్చీ, కాశ్మీరుశాలువా తో ప్రభాకర్రావు అచ్చు సినిమా వాడి లా వున్నారు. గమ్మత్తేమిటంటే తను ఇప్పటి లాగేవుంది మార్పేంలేదు. కళ్ళ జోడు తుడుచుకోటానికో, కళ్లొత్తుకోడానికోగాని ప్రభాకర్రావు అస్తమానూ కళ్ళజోడుని మళ్లీపెట్టుకుంటున్నాడు. స్టేజీమీద ఎవరో మైకుదగ్గర నిల్చుని పేర్లుచదువుతున్నారు. మంచి ఖరీదైన బట్టల్తో ఎంతో అందంగా, అతినాజూగ్గావున్న ఆ అమ్మాయి ప్రైజులు వరసగా తీసుకుంటోంది. ఆ అమ్మాయి ప్రైజు తీసుకున్నప్పుడల్లా అందరూ తన వేపేచూస్తున్నారు. ఒకరిద్దరు ఫొటోలు కూడా తీస్తున్నారు. ఫంక్షను అవగానే ఆ అమ్మాయి పరుగెత్తుకుని వచ్చి ప్రైజులన్నీ ప్రభాకర్రావుచేతిలోపెట్టి తనకాళ్ళకి నమస్కారం చేస్తోంది. తనా అమ్మాయిని అతి గంభీరంగా లేవనెత్తి నుదుటిమీద ముద్దుపెట్టుకుంది. ప్రభాకర్రావు ప్రేమగా ఆ అమ్మాయి తల నిమిరేడు— ఇల్లంతా పెళ్లివారితోనూ, పెళ్లి హడావిడితోను కళకళ్ళాడుతోంది. ఎటుచూసినా ఏవిజనం! ఎంతకోలాహలం! ఎవరినోటవిన్నా తన పేరే. ఆ అమ్మాయి అదృష్టాన్ని తనమంచితనాన్నికలిపితెగపొగిడేస్తున్నారు. ఎవరో మూవీ కెమేరాతో ఫొటోలు తీస్తున్నారు. తను ఆనందంతోనూ, అలసటతోనూ, అతి నీరసంగా అటూ యిటూ తిరుగుతోంది వధూవరులిద్దరూ తనకాళ్లకి ఒంగి నమస్కారం చేస్తున్నారు. ఆ అమ్మాయి తనని కావలించుకొని వెక్కి వెక్కి ఏడిచేస్తోంది తనని వదిలి వెళ్లనని. తనకీ కన్నీరు ఆగటంలేదు—

చీరలఎదురుగా కూర్చున్న పద్మకి విజం


సరసమైన ధరలలో

మన్నికకు
అందానికి
అమరికయన

Phone : 445965

# హైకో-ఫ్యాబ్రిక్స్

గద్వాల, పోచంపల్లి, సిద్దిపేట, కొత్తపల్లి చీరెలు, మ్యాచింగ్ బ్లౌజులు, బెడ్‌షీట్స్ కోవతులు, టవల్స్— మీరు మెచ్చేవన్నీ ఉన్నాయి.

హైకో-ఫ్యాబ్రిక్స్
(రంగనాధన్ వీధికి ఎదురుగా)
63, ఉస్మాన్ రోడ్డు, మద్రాసు-17

దీపావళి పండుగకు స్పెషల్ రిబేటు :- అక్టోబరు 21 నుండి 27 వరకు,

రూపాయికి 10 పై. తగ్గింపు

గానే కన్నీరురాబోయింది. వెంటనే త
తంగంఅయిన తపస్విలా గబుక్కున
చీరలగుట్టలుదాటుకుంటూ నిద్రలో నడ
న్నదాన్లా కారుదగ్గరికి వెళ్లింది,
అమ్మాయి కూడా పద్మవెనుకే కారువర
వెళ్లింది ఏమైనా యిమ్మని అడుగుత
పద్మ ఆ అమ్మాయిని చెయ్యిపట్టుక
లాగి కారులో కూర్చోపెట్టుకొని కారుస్ట
చేసింది. పద్మవేపూ, ఆ అమ్మాయివే
వెళ్లిపోతున్న కారువేపూ, నిశ్చేష్ట
చూస్తున్న జనం పద్మకి కావలసినదానిక
ఎక్కువ ఎంకరేజిమెంటే యిచ్చేరు.

ఏం జరుగుతోందో తెలీని ఆ అమ్మా
ముందుగా భయపడింది. తరువాత త
అ ణా వో, అర్ధణావో యిచ్చేస్తే
పోతానని బతిమాలుకుంది పద్మని. ప
జవాబు యివ్వలేదు. పోనీ ఏమీ యి
నవసరం లేదనీ, కనీసం కారాపేస్తే
పోతాననీ వేడుకుంది. అయినా జవాబివ్వ
పద్మ గంభీరతని చూసి బెదిరిపోయికుక
పిల్లలా మూలని ఒదిగి కూర్చుంది.

ఇల్లు చేరిన వెంటనే పద్మ పనిమ
షిని కేకవేసి ఆ అమ్మాయిని తీసికె
అర్జంటుగా స్నానంచేయించి, బట్ట
మార్పించి తీసుకొని రమ్మంది. ఆఅమ
యికి అర్జంటుగా కావాల్సినవి స్నాన
పట్టుబట్టలు, అగరొత్తులూ కావనీ, కేవ
పిడికెడు అన్నం మాత్రం అర్జంటనీ
దయిన ఆలోచనలు పద్మకి తట్టలేదు. ఏగ
ఆ అమ్మాయికి కేటాయించాలి. ఏ బట్ట
కొనాలి వగైరాలు ఆలోచిస్తున్న పద్మ
'ఏం కొన్నారు రాణీగారు? అంటూ పల
రించేడు. అప్పుడేవచ్చిన ప్రభాకర్రావు.

అతనికి ముప్పైఏళ్లూ, మూ రె
గెడ్డం వున్నాయి. అతని ప్రశ్నకు జ
బివ్వకుండా అతని వేరొక సుపీరియ
నవ్వొకటి విసిరింది పద్మ. నిజాని కత
ఆ నవ్వు అర్ధంకాలేదు. అర్ధంకాదని ఆ
నమ్మకం. అర్ధం చేసుకోనవసరంలేద
అతని ఉద్దేశం. అతను ఆడవాళ్ళని, వా
నవ్వుల్నీ అతి లైట్‌గానూ, డబ్బుని
సీరియస్‌గానూ, తీసుకుంటాడు అంద
చక్కగా కాళ్లు చాపుకొని సోఫాలో పడు
కొని పేపరు చదువుకుంటున్నాడు.
"ఏమిటి విశేషం" అని అడుగుతాడనీ,
అప్పుడతనికి తన గొప్పతనం అతి
డ్రమెటిక్‌గా వర్ణించి చెప్దామనీ ఆశించిన
పద్మకి అతని వాలకం పిచ్చి కోపం
తెప్పించింది. ఛీ....ఛీ.... ఏం మగాళ్ళు?
డబ్బుండగానేసరా టేస్ట్ వుండొద్దూ?
నిజంగా తను చెయ్యబోయే పనికి అతను
ఎంకరేజ్ చేస్తే ఎంతబావుంటుంది? కానీ
అసలు ప్రపంచంలో ఏమొగాడు ఏ ఆడ
దాన్ని- ముఖ్యంగా పెళ్లాన్ని ఎంకరేజ్
చేసేడు? నెవర్. అసలేంచెప్పకూడదు ఇత
నితో. ఎందుకూ చెప్పడం? మంచిపనిచెయ్య
డానికి ఒకరి పర్మిషన్ దేనికి? ముందుగా
చెప్పడంకంటే ఒక్కసారే సర్‌ప్రైజూ
సస్పెన్సూ కలుగచెయ్యాలి. ఏవో ఆలో
చిస్తూ ఆడుగుల చప్పుడికి తలెత్తిన పద్మ
ఎదురుగా నిల్చున్న ఆ అమ్మాయినిజూసి
ఆశ్చర్యపోయింది.

"ఏఅలంకరణా లేకపోతే యింత అం
దంగా వున్న యీపిల్లఅందం అన్నీ అమ
రిస్తే ఎవరాపగలరు?" అనుకుంది.

సరిగ్గా అదే సమయంలో అదే అడు
గుల చప్పుడుకి తలెత్తిపేపరు కిందనుండి
కాజువల్‌గా చూసిన ప్రభాకర్రావుకళ్లలో
గమ్మత్తయిన మెరుపు మెరిసింది. ఆ మెరు
పు చూసిన పద్మకి వెంటనే "వాట్ ఎ
బ్యూటీ" అన్నఅతనిమాటలు పిడుగుల్లా
వినిపించేయి. ఆవిడ అరసెకండు కాలం
అతనివేపు, ఆ అమ్మాయివేపుమార్చిమార్చి
చూసింది. ఆ అరసెకండులో ఆవిడకి
ఎన్నియుగాల చరిత్ర కనిపించిందో కాని
ఏంమాట్లాడకుండా పక్కగదిలోకి వెళ్లి
పోయింది. పేపరుచదువుకోవటమో, ఆ
అమ్మాయినిమళ్ళీ చూడ్డమో తేల్చుకోలేని
ప్రభాకర్రావు పద్మవెళ్లినవేపే చూస్తూ
కూర్చున్నాడు.

అయిదు నిమిషాలతర్వాత పని మనిషి
వచ్చి ఆ అమ్మాయి చేతిలో ఒక మూడు
రూపాయలు పెట్టి పంపించేసింది.

(ఎప్పుడో, ఎక్కడో యిలాటి కథ
చదివిన జ్ఞాపకం. లేక కలగన్నానో) *

